క్లుప్తంగా

దుర్గమ్మ సన్నిధికి కాలినడకన భవానీలు



ఫిరంగిపురం: కర్నూలు జిల్లా నంద్యాల ప్రాంతానికి చెందిన భవానీలు కాలినడకన విజయవాడకు బయలుదేరారు. వేములూరిపాడుకు సోమవారం కాలి నడకన చేరుకున్న భవానీమాలధారులు విశ్రాంతి కోసం కొద్దిసేపు ఆగారు. గతనెల 23న నంద్యాల నుంచి బయలుదేరి కాలినడకన వస్తున్నామని, ఇప్పటికి 350 కిలోమీటర్లు ప్రయాణించామని భవానీ మనోజ్‌కుమార్ తెలిపారు. బుధవారం నాటికి విజయవాడ ఇంద్రకీలాద్రి చేరుకుని కనకదుర్గమ్మ వద్ద మొక్కులు తీర్చుకుంటామన్నారు. వారివెంట భవానీలు రామయ్య, శివకుమార్, వినోద్ ఉన్నారు.

చిల్లర లేదన్నందుకు మహిళపై దాడి

అడ్డువచ్చిన యువకుడిపైనా అద్దంతో దాడి

తాడేపల్లిరూరల్ : చిల్లర లేదన్నందుకు ఓ యువకుడు చిరువ్యాపారం చేసుకునే ఓ మహిళపై దాడికి పాల్పడిన ఘటన సోమవారం నులకపేట పాపాయమ్మ కొట్టు సెంటర్ వద్ద జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం పాపామయ్మ కొట్టు సెంటర్‌లో తుమ్మూరి చంద్ర అనే మహిళ చిన్న దుకాణం పెట్టుకుని నివాసముంటోంది. డోలాస్‌నగర్‌కు చెందిన పాత నేరస్తుడు సయ్యద్ అఫ్రోజ్ (పప్పు) సోమవారం కొట్టు దగ్గరకు వచ్చి సిగరెట్లు అడిగి, ఫోన్‌పే ఉందా అని ప్రశ్నించాడు. చంద్ర లేదని సమాధానం చెప్పడంతో రూ.500 నోటు ఇచ్చాడు. అంత పెద్ద మొత్తానికి చిల్లర లేదని ఆమె బదులివ్వడంతో పప్పు ఆమె చేతిలోని సిగరెట్ ప్యాకెట్ లాక్కుని, ఫోన్‌పే లేదు, చిల్లర లేదు అంటే ఊరుకుంటామా అని ఆమెపై దౌర్జన్యానికి పాల్పడ్డాడు. దీంతో రూ.500 నోటు ఇస్తే చిల్లర మార్చుకొస్తానని ఆమె అడగడంతో పప్పు దాడికి పాల్పడ్డాడు. విచక్షణారహితంగా కొట్టాడు. దీనిని గమనించిన స్థానిక యువకుడు ఎస్‌కే మీరావలి అఫ్రోజ్‌ను అడ్డుకున్నాడు. దీంతో అతను మీరావలిపైనా విచక్షణా రహితంగా దాడిచేశాడు. పక్కనే ఉన్న టిఫిన్ బండి అద్దం పగలకొట్టి మీరావలి తలపై కొట్టాడు. అతడికి తీవ్ర గాయమైంది. ఈ ఘటనపై చంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బీజేపీ దుగ్గిరాల మండల అధ్యక్షునిగా శివాజీ

తాడేపల్లిరూరల్ : భారతీయ జనతా పార్టీ దుగ్గిరాల మండల అధ్యక్షునిగా దానబోయిన వెంకట శివాజీ యాదవ్‌ను నియమిస్తూ సోమవారం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరి నియామక పత్రం పంపారు.

జీజీహెచ్‌కు వీల్ చైర్స్ బహూకరణ



గుంటూరు మెడికల్: ఏపీ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రికి రూ.25 వేల విలువ చేసే వీల్ చైర్స్‌ను సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్‌కు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ జూనియర్ వైద్యుల సేవలు అద్భుతంగా ఉన్నాయని చెప్పారు. రూ.25 వేల విలువ చేసే వీల్ చైర్స్ ఇవ్వడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, కార్యదర్శి డాక్టర్ అఖిల్, డాక్టర్ జి.హరినాథ్ పాల్గొన్నారు.

ఉచితంగా లైఫ్ సర్టిఫికెట్లు

గుంటూరు మెడికల్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్లకు లైఫ్ సర్టిఫికెట్ ఉచితంగా ప్రింట్ తీసి ఇస్తామని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.హెచ్.మత్తయ్య తెలిపారు. గుంటూరు వైద్య కళాశాల ఆవరణలోని యూనియన్ కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్ల సమావేశం సోమవారం నిర్వహించారు. సమావేశంలో మత్తయ్య మాట్లాడుతూ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు తమ కార్యాలయంలో లైఫ్ సర్టిఫికెట్లు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. పెన్షనర్లు సర్టిఫికెట్ కోసం వచ్చేటప్పుడు ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకు లింకు అయిన మొబైల్ ఫోన్ తీసుకు రావాలన్నారు. సమావేశంలో సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ హనుమంతరావు, జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాదరావు, వెంకటేశ్వరరావు, కోశాధికారి సైదులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

గుంటూరు మెడికల్: గుంటూరు జీజీహెచ్‌లో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి కుంభా ఆదినారాయణరావు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. జీజీహెచ్‌లో నిర్వహించనున్న అభివృద్ధి కార్యక్రమాల్లో తనవంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్, ఆర్థిక శాఖ పే అకౌంట్స్ అధికారి కె.సురేష్, దాసరి జోసెఫ్, డాక్టర్ జాని పాల్గొన్నారు.

కొత్త సంవత్సర ఉత్సాహం



20 కేజీల కేక్‌ను కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి గంజి చిరంజీవి



ఎమ్మెల్యే మేకతోటి సుచరితకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఫిరంగిపురం నాయకులు

తాడేపల్లిరూరల్/తాడికొండ : ఊరూవాడా సంబరమయ్యాయి. కొత్త సంవత్సర వేడుకలతో మురిశాయి. మంగళగిరి, తాడికొండ నియోజకవర్గాల్లో వేడుకలు అంబరాన్నంటాయి. వైఎస్సార్ సీపీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి గంజి చిరంజీవి నివాసంలో కొత్త సంవత్సర సంబరాలు జరిగాయి. 20 కేజీల కేక్‌ను ఆయన కట్ చేశారు. ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో దుగ్గిరాల ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

• తాడేపల్లి క్రిస్టియన్‌పేటలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల స్వామిరెడ్డి, రూరల్ అధ్యక్షులు మున్నంగి వివేకానందరెడ్డి ఆధ్వర్యంలో కొత్త సంవత్సర వేడుకలు నిర్వహించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్‌రాజుతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా సోషల్ మీడియా, ఎస్టీ సెల్ అధ్యక్షులు మేకా వెంకటరామిరెడ్డి, మేడా వెంకటేశ్వరరావు, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నపోతుల దుర్గారావు, తాడేపల్లి పట్టణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళ, రైతు, సేవాదళ్ అధ్యక్షులు ముదిగొండ ప్రకాష్, బాలసాని అనిల్, బత్తుల దాసు, సయ్యద్ రసూల్, సంపూర్ణ పార్వతి, బండారపు రుక్మాంగరెడ్డి, తుమ్మలపూడి మహేష్‌రెడ్డి, పార్టీ నాయకులు భూపతి కిషోర్, జీలగ పెదగాలయ్య, పప్పి, మాజీ కౌన్సిలర్ లక్ష్మీ రోజా, మహమ్మద్ ఆరిఫ్, కుంచనపల్లి గ్రామ మియు కొలనుకొండ, ఇప్పటం, మెల్లెంపూడి, పెనుమాక గ్రామాల పార్టీ అధ్యక్షులు మిరియాల రాంబాబు, నూతక్కి శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, రాజారామిరెడ్డి, దామేశ్వరరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు లచ్చి తులసిదాస్ తదితరులు పాల్గొన్నారు.

• తాడికొండలోని ఎమ్మెల్యే మేకతోటి సుచరిత, కార్యాలయం, ప్రభుత్వ కార్యాలయాల్లో కొత్త సంవత్సర వేడుకలు నిర్వహించారు. తాడికొండ నియోజకవర్గానికి సంబంధించిన పలువురు ఎంపీపీలు,

ఊరూవాడా వేడుకలు

జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే మేకతోటి సుచరితను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లోనూ కొత్త సంవత్సర వేడుకలు జరిగాయి.

గ్రామీణాభివృద్ధి జగన్‌తోనే సాధ్యం

ఫిరంగిపురం: గ్రామీణాభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతోందని ఎంపీపీ షేక్ షహేలానర్గీస్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ నిర్మలాలక్ష్మీకుమారి, సూపరింటెండెంట్ రవికుమార్, చిట్టా అంజిరెడ్డి, చిట్టాబాపూజీరెడ్డి, సలీం, పి.మరియబాబు, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

ఆనంద శరణాలయంలో..

తాడేపల్లిరూరల్ : చినకాకాని షైన్ ఆనంద శరణాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. సుంకర చరణ్ బాలబాలికలతో కేక్ కట్ చేయించారు. అనంతరం బాలబాలికలకు హోటల్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ కదం రాంబాబు అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో భగీరథ ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు, షైన్ ఫౌండేషన్ చైర్మన్ డీజీ నాయక్, శరణాలయం నిర్వాహకురాలు సంధ్యారాణి, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

• తాడేపల్లి ముగ్గురోడ్డులో తెలుగు బాప్టిస్ట్ చర్చిలో సోమవారం వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల స్వామిరెడ్డి, పార్టీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజు పాల్గొన్నారు. వేడుకల్లో వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు ముదిగొండ ప్రకాష్,



కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఫిరంగిపురం ఎంపీపీ షేక్ షహేలానర్గీస్



తాడేపల్లిలోని తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ప్రార్థనలు నిర్వహిస్తున్న దృశ్యం

సంఘ అధ్యక్షులు రామచంద్రపు జర్సన్, సెక్రటరీ దర్శనపు శామ్యూల్, సంఘ సభ్యులు కురగంటి అనిల్, గుడిపోగు సాల్మన్, ధూపాటి బెంజిమన్, జమ్మలమూడి సుధాకర్, చిలకా రూబేన్, బోయినపల్లి క్రీస్తుదాసు, బుర్ర సంసోన్, దుగ్గి ఐజాక్, సతీష్, మొండితోక ఏసేబు, జిర్ర అశోక్ తదితరులు పాల్గొన్నారు.

• మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయంలో కొత్త సంవత్సర వేడుకలు జరిగాయి. కమిషనర్ నిర్మల్ కుమార్‌ను పలువురు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంటీఎంసీ అడిషనల్ కమిషనర్ హేమమాలిని, డెప్యూటీ కమిషనర్ బిక్కిరెడ్డి శివారెడ్డి, సెక్రటరి పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

తాడేపల్లిరూరల్ : పారిశుద్ధ్య కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తప్పనిసరిగా తీసుకువెళతామని ఎంటీఎంసీ కమిషనర్ నిర్మల్‌కుమార్ తెలిపారు. సోమవారం కార్మిక సంఘ నాయకులతో కమిషనర్ సమావేశమయ్యారు. కార్మికుల సమ్మె వల్ల ప్రజలు ఇబ్బంది పడకుండా తాము ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టామన్నారు. తాత్కాలికంగా కార్మికులను నియమించామని, వారిని అడ్డుకోవద్దని సూచించారు. కార్మికులు శాంతియుతంగా నిరసన తెలియజేయాలని కోరారు. సమావేశంలో కార్మిక సంఘ నాయకులతోపాటు డెప్యూటీ కమిషనర్ బి.శివారెడ్డి,



కార్మిక సంఘ నాయకులతో మాట్లాడుతున్న ఎంటీఎంసీ కమిషనర్ నిర్మల్ కుమార్

సెక్రటరి పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీలో రవీంద్రనాథ్ ఠాగూర్ విగ్రహావిష్కరణ

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిపాలనా భవన్‌లో ఏర్పాటు చేసిన నోబెల్ బహుమతి గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ విగ్రహాన్ని సోమవారం వీసీ ఆచార్య పి.రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భం వీసీ మాట్లాడుతూ వర్సిటీ పాలన భవనానికి గతంలో రవీంద్రనాథ్ ఠాగూర్ పేరు పెట్టినట్లు వివరించారు. ఈ ప్రాంగణంలో నేడు ఆయన విగ్రహం ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. ఆసియాలో తొలి నోబెల్ బహుమతి పొందిన వ్యక్తిగా రవీంద్ర నాథ్ ఠాగూర్ నిలిచారని, ఆయనలోని కృషి, పట్టుదల ఎప్పటికీ ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ప్రొఫెసర్ ప్రమీల రాణి, ప్రొఫెసర్ సిద్దయ్య, ఈ శ్రీనివాస రెడ్డి, అధ్యాపక సంఘం అధ్యక్షుడు డాక్టర్ బి.నాగ



రవీంద్రనాథ్ ఠాగూర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న వీసీ ఆచార్య రాజశేఖర్, అధికారులు

రాజు, డాక్టర్ కె.అబ్రహం లింకన్, విగ్రహం రూపకర్త శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ రవి శంకర్ రెడ్డి, ఇంజినీర్ కుమార్ రాజా, డీఈఈ కె.సుబ్బారావు, దినసరి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జి.రాము పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్ సెంటర్‌లో పేదలకు అన్నదానం

తెనాలిటౌన్: రైల్వేస్టేషన్ సెంటర్‌లో శివలింగేశ్వర స్వామి భక్త బృందం సేవా సమితి అధ్యక్షులు కుర్రా శ్రీను పర్యవేక్షణలో బీసీ నాయకులు ఓలేటి శివాజీ తల్లి సాంబ్రాజ్యం జ్ఞాపకార్థం సోమవారం పేదలకు అన్నదానం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని 13వ వార్డు కౌన్సిలర్ కుర్రా సుజాత ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ సేవా సమితి ద్వారా సేవ కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మైనేని రత్నప్రసాద్, సేవా సమితి అధ్య



క్షులు కుర్రా శ్రీను, కేతుపల్లి రాంబాబు, సనక శ్రీనివాసరావు, పోతిరెడ్డిపల్లి నాగేశ్వరరావు, టి.చంటి, శివ పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిత్యపూజలు

నెహ్రూనగర్: అయిశెట్టి సీతారామయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా సోమవారం స్థానిక నెహ్రూనగర్ 6వ లైనులో శ్రీలక్ష్మీనారాయణ స్వామి అఖండ స్థాపన, నిత్యపూజలు ప్రారంభయ్యాయి. కార్యక్రమానికి తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ ముస్తఫా, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నూరిఫాతిమా, 56వ డివిజన్ కార్పొరేటర్ అయిశెట్టి కనకదుర్గ పాల్గొన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ అయిశెట్టి



శ్రీనివాస్(మార్కెట్ శ్రీను), వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

పిన్నమనేనికి సత్కారం

పెదకాకాని: స్థానిక గంగా భ్రమరాంబ సమేత చంద్రశేఖర స్వామివారి 81వ ఆర్ద్రా మహోత్సవాలు ఐదు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండల పరిధిలోని తక్కెళ్ళపాడు గ్రామంలో ఐదు రోజుల పాటు జరిగే ఈ పూజా కార్యక్రమాల ముగింపు సభలో ఉత్తమ నాటక రచయితగా బంగారు నంది అందుకున్న పిన్నమనేని మృత్యుంజయరావును కమిటీ సభ్యులు సత్కరించారు.

అక్షింతల వితరణ

గుంటూరు మెడికల్: అయోధ్య నుంచి తెచ్చిన అక్షింతల వితరణ కార్యక్రమం సోమవారం స్థానిక సీతారామదేవాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముస్తఫా, వైఎస్సార్ సీపీ నాయకురాలు నూరిఫాతిమా, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్రకుమార్, టీడీపీ ఇన్‌చార్జి నసీర్ అహ్మద్, వికాస తరంగిణి నాయకులు లగడపాటి రామలక్ష్మమ్మ పాల్గొన్నారు. 300 గృహాలకు అక్షింతల వితరణ చేశారు.

తెనాలిలో బాలరాముని పూజాక్షితల శోభాయాత్ర



తెనాలిటౌన్: ఈ నెల 22న అయోధ్యలో ప్రారంభం కానున్న భవ్య రామాలయ బాలరాముని పూజాక్షితల శోభాయాత్ర పట్టణంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. శోభాయాత్రను ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ప్రారంభించి పాల్గొన్నారు. బోసురోడ్డులోని కన్యకా పమేశ్వరి దేవస్థానం నుంచి మార్కెట్ సెంటర్లోని రామాలయం వరకు యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ తెనాలిలో ఐదు రోజాల పాటు పూజాక్షితలను గడప గడపకు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు మారుతీ రాము, పరిపూర్ణ ప్రసాద్, మైలా హరికృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు మద్దాలి శేషాచలం, దేసు శ్రీనివాసరావు, బూరెల దుర్గాప్రసాద్, పెనుగొండ వెంకటేశ్వరరావు, కాళహస్తి భవానీప్రసాద్, కాళిదాసు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కోడి పందేల స్థావరంపై పోలీసుల దాడి

తెనాలిరూరల్: కోడి పందేల స్థావరంపై పోలీసులు ఆకస్మిక దాడి చేశారు. తెనాలి మండలం తేలప్రోలు శివారులో కోడిపందేలు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో రూరల్ ఎస్ఐ సీహెచ్ వెంకటేశ్వర్లు, సిబ్బంది సోమవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. 15 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.16,080, ఏడు బైక్‌లు, సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. పందెం రాయుళ్లపై కేసులు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

మినిస్టీరియల్ ఎంప్లాయీస్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మేయర్ కావటి

నెహ్రూనగర్: నగరపాలక సంస్థ మినిస్టీరియల్ ఎంప్లాయీస్- 2024 నూతన సంవత్సర కాలెండర్‌ను సంపత్‌నగర్‌లోని మేయర్ క్యాంపు కార్యాలయంలో గుంటూరు నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు సోమవారం ఆవిష్కరించారు. మేయర్ మాట్లాడుతూ ఉద్యోగులు, అధికారులు సంయుక్తంగా పని చేసి నగరాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ పోలేశ్వరరావు, శివన్నారాయణ, హాజారు వెంకటేశ్వర రావు, ఖాజావాలి, రంగా రెడ్డి, రాజేష్, శివ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వైఎస్సార్ తల్లీబిడ్డల ఎక్స్‌ప్రెస్ వాహనం అందజేత

తాడేపల్లిరూరల్ : మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థకు డాక్టర్ వైఎస్సార్ తల్లీబిడ్డల ఎక్స్‌ప్రెస్ వాహనాన్ని, పత్రాలను కమిషనర్ నిర్మల్ కుమార్‌కు వైఎస్సార్ సీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల స్వామిరెడ్డి, రూరల్ అధ్యక్షులు మున్నంగి వివేకానందరెడ్డి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి రూ.18 లక్షల విలువైన డాక్టర్ వైఎస్సార్ తల్లీబిడ్డల ఎక్స్‌ప్రెస్ వాహనాన్ని అందజేశారని, నగరంలోని గర్భిణులు డెలివరీ సమయంలో ఇబ్బందులు పడకుండా మెరుగైన వైద్యం అందించే నిమిత్తం, వారిని ఆస్పత్రికి తరలించే నిమిత్తం ఈ వాహనాన్ని అందజేశారని వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్



వాహనాన్ని ఎంటీఎంసీ కమిషనర్ నిర్మల్ కుమార్‌కు అందజేస్తున్న దృశ్యం

సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజు, నాయకులు ఆకురాతి రాజేష్, సంకె సునీత, మల్లవరపు సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలుడు తల్లిదండ్రుల చెంతకు

తాడేపల్లిరూరల్ : తప్పిపోయి వచ్చిన ఓ బాలుడిని ప్రకాశం బ్యారేజ్ ప్రాంతంలో సోమవారం పోలీసులు గుర్తించారు. ఆ బాలుడు ఎవరో కనుక్కునేందుకు యత్నించినా ఫలితం లేకపోయింది. బాలుడు బధిరుడని గుర్తించి మంగళగిరి తుళ్ళూరు, తాడికొండ, పోలీస్‌స్టేషన్లకు ఫొటో పంపించారు. సచివాలయ వలంటీర్ల ద్వారా విచారణ చేసి వెంకటపాలెంకు చెందిన తొట్టక సాంబశివరావు, లక్ష్మీదుర్గల కుమారుడైన తొత్తుక కార్తీక్‌గా గుర్తించారు. తల్లిదండ్రులకు సమాచారం అందించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన సాంబశివరావు, లక్ష్మీదుర్గ బాబు బధిరుడని, మాట్లాడలేడని, వినపడదని వివరించారు. ఉదయం నుంచి కనిపించలేదని, చుట్టుపక్కల వెతికినా ఫలితం లేకపోవడంతో



బాలుడిని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న తాడేపల్లి పోలీసులు

పోలీస్‌స్టేషన్‌కు వెళ్దామనుకున్న తరుణంలో ఇక్కడ ఉన్నాడని సమాచారం రావడంతో వచ్చామని చెప్పారు.

ఎమ్మెల్యే సుచరితతో ఏఎంసీ చైర్‌పర్సన్ భేటీ

తాడికొండ:ఫిరంగిపురం వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన షేక్ బీ ఫాతిమా బేగం, బాజీ దంపతులు సోమవారం మాజీ హోంమంత్రి, ఎమ్మెల్యే మేకతోటి సుచరితను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన తనకు మార్కెట్ యార్డు చైర్ పర్సన్‌గా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పదవి వచ్చేందుకు సహకరించిన వైఎస్సార్ సీపీ నియోజకవర్గ మాజీ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్, మేడికొండూరు ఫిరంగిపురం, ఎంపీపీలు, జెడ్పీటీసీలు పలువురు



సుచరితను కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఏఎంసీ చైర్‌పర్సన్ దంపతులు

నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

సూపరింటెండెంట్ క్యాంపు కార్యాలయం ప్రారంభం

గుంటూరు మెడికల్: గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆస్పత్రిలోని నాట్కో కేంద్రంలో సూపరింటెండెంట్ క్యాంపు ఆఫీస్, ట్యూమర్ బోర్డు మెంబర్స్ రూమ్‌లను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నాట్కో కేంద్రంలో పర్యవేక్షణ అవసరమని గుర్తించి మూడో ఫ్లోర్‌లో క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించామని చెప్పారు. క్యాన్సర్ రోగుల ఆరోగ్యం విషయంలో అని విభాగాలు వైద్యుల పర్యవేక్షణ కోసం రూమ్‌ను ప్రారంభించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ బత్తుల వెంకట సతీష్ కుమార్, క్యాన్సర్ వైద్య నిపుణులు దుర్గా



ప్రారంభిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్

ప్రసాద్, డాక్టర్ శివరామకృష్ణ, డాక్టర్ వెంకట రెడ్డి, యడ్లపాటి అశోక్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ కె.ఆశా సజని పాల్గొన్నారు.

పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు

గుంటూరు ఎడ్యుకేషన్: జేకేసీ కళాశాల రోడ్డులోని డాక్టర్ కేఎల్‌పీ పబ్లిక్ స్కూల్లో సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా విద్యాసంవత్సరం పొడవునా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ విద్యార్థులను చదువుతో పాటు క్రీడలు, ఆటల్లో ప్రోత్సహించడం ద్వారా నైపుణ్యాలను వెలికితీస్తున్నట్లు తెలిపారు. కో-కరిక్యులర్ యాక్టివిటీస్‌లో పాల్గొనడం ద్వారా జ్ఞానాన్ని అభివృద్ధి పరచుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ వై.రథినీచౌదరి మాట్లాడుతూ కొత్త



ప్రతిభ చూపిన విద్యార్థులతో రథినీచౌదరి

ఏడాది సందర్భంగా మంచి ఆలోచనలు, మంచి భావాలతో ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఏవో కె.వెంకట్రావు పాల్గొన్నారు.

హరహరా.. మురహరా..



పెదకాకాని శివాలయం ధ్వజస్తంభం వద్ద భక్తుల రద్దీ



భ్రమరాంబ అమ్మవారు మల్లేశ్వర స్వామివారు

పెదకాకాని శివాలయంలో ప్రత్యేక పూజలు

పెదకాకాని: స్థానిక భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానంలో నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు జరిగాయి. దేవాలయానికి అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంలోని యజ్ఞాల బావి నీటితో పొంగళ్లు తయారు చేసి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కళకళలాడింది. స్వామి వారిని దర్శించుకునేందుకు క్యూలైన్లలో భక్తులు బారులుదీరారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏసీ నల్లకాల్వ శ్రీనివాస రెడ్డి, చైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు, పాలకవర్గ సభ్యులు ఏర్పాట్లు చేపట్టారు. భక్తులు భ్రమరాంబ మల్లేశ్వరస్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో అధిక సంఖ్యలో అభిషేక పూజలు, అన్నప్రాసనలు, చెవిపోగులు, నామకరణలు, వాహన పూజలు, అంత్రాలయ దర్శనాలు జరిగాయి. ఆలయ అర్చకస్వాములు, వేదపండితులు భ్రమరాంబ మల్లేశ్వరస్వామివార్ల నిత్య కల్యాణం జరిపించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో దేవాలయ ప్రాంగణం కిటకిటలాడింది.